అరుణతార
కథలు సంకలనం: 33

# పాటర్స్ సర్కిల్

మరికొన్ని కథలు • 2003



తొలి ప్రచురణ : ఆగస్టు, 2018

ముఖచిత్రం : రాజు ఈపూరి

*ప్రచురణ*

**చరిత**

12–13–830/13/బి, ఫ్లాట్ నెం.103,

ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,

గోకుల్‌నగర్, తార్నాక,

సికింద్రాబాద్ – 500 017.

ఫోన్ : 9866559867

*ప్రతులకు*

నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.

ఫోన్ : 040–24652387

అనేక బుక్‌స్టాల్, విజయవాడ.

ఫోన్ : 8977493465

***వెల రూ. 30/-***

*ముద్రణ*

చరిత ఇంప్రెషన్స్

హైదరాబాద్ – 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | పాటర్స్ సర్కిల్ | - పల్లా మోహన్ | 7 |
| 2. | పశువుల సంత | - జి. వెంకటకృష్ణ | 18 |
| 3. | రెండు మరణాలు | - పల్లా మోహన్ | 27 |
| 4. | మోయలేని నిజాలు | - నల్లూరి రుక్మిణి | 40 |
| 5. | అనగనగా ఒక అమ్మ | - జమీన్ | 48 |
| 6. | పీర్ల పండగ | - చిన్న | 65 |
| 7. | బేతాలుడి బంగారు రాజ్యం | - భావన | 81 |
| 8. | ఐదో పార్టీ | - జె.ఎన్. | 85 |

# పాటర్స్ సర్కిల్

పల్లా మోహన్

"ఇందు మూలంగా యావన్మందికీ మున్సిపాలిటీ వాళ్లు తెలియజేయడం ఏందనగా – పాటర్స్ సర్కిలులో ప్రజల ఆరోగ్గెం కోసరం ఈ కుమ్మరికొట్టాల్లో ఆవంబెట్టుకొనే వాళ్లంతా ఊరిబైట సింతమాన్లకు అవతల ఆవం బెట్టుకోవాలని, అలవాటు ప్రకారం ఈడ్నే ఆవం బెడితే మున్సిపాలిటీవాల్ల కట్టు దబ్బినట్టు లెక్క. అట్లాంటోళ్లంతా జరిమానాతో పాటు, కటిన జైలుసిచ్చకు గురయితారహో..." అంటూ తప్పెట కొడుతూ కుమ్మరి సందులన్నీ తిరుగుతున్న మాదిగ వెంకటయ్య చుట్టూ కుమ్మరోళ్లంతా గుమిగూడారు.

"నాదేముందబ్బా! ఆపీసర్లు దండోరా ఎయ్యమంటే ఏచ్చాండాను. నాకింకేం తెల్దు" అని వెంకటయ్య అందరికీ సమాధానమిస్తున్నట్టు చెప్పాడు.

ఆడోల్లు, మొగోల్లు యాడాడోల్లంతా జమై వెంకటయ్యను నిలదీశారు. "మా అబ్బల కాలం నుండి ఈడనే ఆవం బెట్టుకుంటున్నాం. యిన్ని దినాలు ఎవరి ఆరోగ్గాలకు ఏం గాలె, యిప్పుడేమొచ్చినాదంట..." అని ఒకరంటే... "మా కొట్టాలే ఈడుంటే, యాడ్నో సింతమాన్లకాడ ఆవం ఎట్ల బెట్టుకుంటాం" అని యింకోకరన్నారు.

ఈ సంగతి అప్పటికే చూచాయగా కొంతమందికి తెల్సు... "అదయ్యేదా పొయ్యేదా" అని ముసలోళ్లు కొట్టిపడేశారు. 'కొట్టాలొదిలి యాడికి పోతామంట?' అని ధీమాగా ఆడోళ్లు అన్నారు.

అది తెలిసిన రెండు దినాలకే దండోరా కూడా వేయించినారు. చుట్టూ జమైనవాళ్లు, అడిగేదానికి ఏం చెప్పాల్నో వెంకటయ్యకు తెలియలేదు. 'నాకేం తెల్దు' అన్నాడు. అని, ఆ గుంపును తప్పించుకొని పోనీకగాలేదు. తప్పెట మోత ఆగాగి వినిపిస్తోంది.

కొంతమంది మున్సిపాలిటీ పెద్దలను బూతులు లంకించుకున్నారు.

వాళ్లు ఆందోళనతో, కోపంతో, విస్మయంతో మాట్లాడుతుంటే వెంకయ్య తన పనైపోయిందని, అక్కడికి చాలించి, తప్పెట సర్దుకుంటూ వెళ్లిపోయినాడు.

కుమ్మరి కొట్టాల మీద చీకటి పరుచుకుంది.

కొన్ని గుడిసెల్లో దీపాలు వెలిగినాయి. కొన్ని యిండ్లల్లో ఎర్రగ కరెంటు బుగ్గలు వెలిగినాయి. నులక మంచాల మీద కూచోని యింక ఏం చెయ్యాలి? ఏ నాయకుల్ని పట్టుకొని ముప్పు తప్పించుకోవాలి? అని మగోళ్లు మాట్లాడు కుంటున్నారు. పిల్లలు ఆటలు, అల్లరి ఆపి పెద్దలవైపు ఆసక్తిగా చూస్తున్నారు.

కుమ్మరి కొట్టాల్లో వాళ్లకు యిట్లాంటి సమస్య ఎన్నడూ ఎదురు కాలేదు. ఎవరికీ అన్నం తినబుద్ధి కాలేదు.

అక్కడక్కడా ఉన్న తుమ్మచెట్ల మీద కాకులు గోలగోలగా అరుస్తున్నాయి. పారిపోతున్న దొంగను వెంటాడుతున్నట్లు గాలి రివ్వున వీస్తోంది. కుప్పంలోంచి లేచిన బూడిద గాలికి సుళ్లు పోతోంది. గురయ్య మంచంలోంచి లేచి యినపడబ్బాలో రాళ్లువేసి డబడబ శబ్దం చేశాడు. కాకులు కెరటంలాగా లేచిపోయాయి. అక్కడక్కడా కొమ్మల్లో మిగిలిపోయినవి, బిక్కచచ్చి కొంచెంసేపటి వరకు గమ్మునుండిపోయాయి.

గురయ్య డబ్బాను కింద పడేసి జేబులోంచి బీడీ తీసి నోట్లో పెట్టుకున్నాడు. పక్కన ఎవరో 'గురయ్యా! బీడీయియ్యిసామీ' అని అడిగారు. వాళ్ల చేతిలో ఒగటి పెట్టి మంచంలో కూలబడ్డాడు.

చుట్టూతా గడిబిడ మాట్లాడుతున్నారు. అయినా గురయ్య నోరు తెరిచి ఒక ముక్క కూడా అనలేదు. అంతకముందు నుండే లోపలంతా శూన్యంగా వున్నది. వెంకటయ్య దండోరాతో మనసంతా పాడుబడ్డ బాయి మాదిరి హోరుమంటోంది.

"ఇనాయకయ్య పండక్కి బాగా అమ్ముడుబోతాయని రెండు వారాల ముందట్నుంచి చేసిన బొమ్మలన్నీ కొంపలోనే మగ్గుతుండాయి. పండగైపాయె.

# పశువుల సంత

*జి. వెంకటకృష్ణ*

ఉదయం పదిగంటలు కూడా అయినట్టుగా లేదు. అప్పుడే ఎండ కరకర లాడుతూంది. ఆకు అల్లాడ్డం లేదు. అసలు చుట్టూ చెట్లుంటేగదా ఆకులు అల్లాడ్డానికి!

ఈ డొంకదారి వెంబడి నడక రమణకు అలవాటు లేదు. కాల్లు నొప్పి తెస్తూన్నాయి. అయితే మనసులో ఏవేవో చిత్రాలు రూపుగడుతున్నాయి. అడవుల్లో దారుల్లేని దుర్గమ ప్రాంతాల వెంట దారులేసుకుంటూ నడుస్తూన్నారు. ఎట్లా నడుస్తూంటారో, తను అంతో యింతో దారిపడ్డ కొండదారిలో నడవలేక పోతున్నాడు. రమణకు గొంతు బిగుసుకుపోతూ వుంది. చుట్టూ చూసాడు, ఎక్కడా జీవమే లేదు. నిస్ప్రాణమై రంగు వెలిసిపోయిన చిత్రంలా ఉంది తన చుట్టూ... దీన్నిట్లే కాన్వాస్ మీదికి ఎత్తిపెడితే జీవమున్న రాయలసీమ చిత్రమంటారేమో వీక్షకులు!

రమణకు రాయలసీమ బతుకు చిత్రాలు చిత్రించే మంచి పెయింటర్ కావాలనుంది.

ముందు నడుస్తున్న రంగప్పకు కాస్త అలవాటుగా వుంది. అందుకే అలసట లేకుండా...

"ఏయ్... వొప్పా.. వొప్పా... ఏయ్దా... డుర్ర్... డుర్ర్..." అంటూ అప్పుడప్పుడు పశువుల్ని అదిలిస్తూ నడుస్తూన్నాడు. అతని వెంబడి, రమణ సోలిపోతూ వెంబడిస్తున్నాడు. అతనిలాగే రంగప్ప ముందు నడుస్తూన్న రెండావులూ, ఒక ఎద్దూ, ఒక ఎనుమూ తూలిపోతూ... ఎండిన డొక్కలతో... కోణాపురం డొంకదారి ఎక్కి దిగితే ప్యాపిలి...

ప్యాపిలిలో గురువారం గురువారం జరిగే పశువుల సంతలోకి వీళ్ల ప్రయాణం. ఈసారి ఎండాకాలం చాలా దారుణమైంది. వడదెబ్బలకూ, ఆకలీ, దొంగ దెబ్బలకూ చాలామంది నేలరాలినారు. పశువులు అమ్ముకోవడం ఎక్కువైంది. ప్రతి గురువారం వేల పశువులు చుట్టు డోన్, యాడికి, ప్యాపిలి సంతల్లో అమ్ముకోవడాలు జరుగుతున్నాయి.

అది తెలిసి వీళ్లిద్దరూ ఈ సంతకు బయల్దేరినారు.

"ఏరా రమణా ఎనకలబడ్తివి..." రంగప్ప హెచ్చరించినాడు.

"వస్తాండా మామా..."

అలవాటులేని పని... ఆయాసమొస్తోంది, ప్లాస్టిక్ బాటిల్లో నీళ్లు తెచ్చుకున్నాడుగానీ అయిపోయాయి. అదే మాట మామతో అంటే,

"అలవాటులేని పని... అన్నీ అలవాటులేని పన్లేరా... పశువులు అమ్ముకునేదేమన్నా అలవాటుండే పనా... ఒగాల అమ్మినా మన్లాంటి రైతులకే మనూర్లోనే అమ్ముతుంటిమి గాని, యిట్లనా... యెట్లా కాలమొచ్చెరా... మేత లేక అమ్ముకునే కాలం...'

పశువులగడ్డి సంగతి సరే, అసలు మనుషులకుందా తినడానికి. రమణ ముందునడుస్తున్న మూగజీవాలను చూసాడు.

ఆవులవెంట నడుస్తూన్న దూడలు... నడువలేక నడుస్తూన్నాయి. చిన్నప్పుడు యీ ఆవులపాలు తాగే పెద్దవాడయ్యాడు.

తను గీసిన మొదటి బొమ్మ ఆవుదే...

యిప్పటికీ తన చేతిలో బ్రష్షుంటే పిచ్చిగా ఏదన్నా గీయాలనుకుంటే అలవోకగా తనకొచ్చేది - అడవిదారి వెంబడి గడ్డిమోస్తున్న అమ్మ ముందు నడుస్తూండే ఆవు.

నెంబరు ప్లేట్ల కోసమొచ్చే ఆటోలకీ, లారీలకీ ఏదైనా సీనరీ గీయమని చెప్తే తను గీసే బొమ్మ అదే.

"నెలకెంత లేదన్నా రెండు వేలన్నా సంపాదిస్తావురా..." రంగప్ప మామ అడుగుతూంటాడు. కన్పించినప్పుడల్లా, యీ ప్రశ్న వేయకుండా వుండలేడు. ఎన్నిసార్లు చెప్పుంటాడో రమణ అంత రాదనీ, ఒక్కో నెల్లో ఒక్కోలాగా వుంటాదనీ.

పెయింటింగ్ అంత గిట్టుబాటయ్యే వృత్తేమీ కాదు. చిన్న చిన్న టవున్లల్లో అంతగా పనేమి వుంటుంది, నెంబరు ప్లేట్లూ, నేమ్ ప్లేట్లూ, బ్యానర్లూ సైన్‌బోర్డులూ గీయడానికి లెక్క లేనంతమంది పెయింటర్లు వుంటారు.

# మోయలేని నిజాలు

నల్లూరి రుక్మిణి

“కరువు మీద రాయండీ కథ!.. పోనీ ఇంత క్రితమయితే రాయలేనూ... అంటే, అర్థం చేసుకోవచ్చు... మరి ఇప్పుడేమిటి?... పదిరోజులపాటు అన్ని ఊళ్లు తిరిగి... అంతమందిని కలిసీ... మాట్లాడీ... కథ రాయకపోవడం... అన్యాయమండీ?

గత రెండు నెల్లుగా సూరి సతాయిస్తూనే వున్నా!... నాకు కథ ఎట్లా? ఎక్కడ మొదలుపెట్టాలో అర్థమే కావడం లేదు.

పేపర్లో కథనాలకు చలించిపోయి... ఆ మనుషులు ఎట్లా వున్నారో... ఆ ఊళ్లు ఎట్లా వున్నాయోననుకుని... సానుభూతితోనూ... బాధతోనూ... మండుటెండల్లో, ‘అనంత’ ఎడారుగాలుల్లో తిరిగినమాట వాస్తవం... కాని అన్ని వూళ్లు తిరిగి... అంతమంది జనాన్ని కలిసి... చూసీ... నేను ఏ స్థితికి వచ్చానూ.... నాలోపల ఏం జరిగిందో ఎట్లా చెప్పనూ... బహుశా ఘటనలు విడివిడిగా వుండొచ్చు.... కాని కథలన్నీ ఒక్కటే... కన్నీళ్లన్నీ ఒకేరకం... వాటి అంతిమసారం మృత్యువే!

అవును అక్కడేం చూశాం.... మనుషులు తన్నుకోవడం... తన్నుకోవడానికి సిద్ధమవడం... వేలకొద్దీ పశువులు... ఎనిమిదివేలు... మూడువేల మంది జనం... ‘రాణీతోట” ఎట్లా వుందీ?

‘గోవులొస్తున్నాయి జాగ్రత్త’ రావిశాస్త్రి గుర్తురాలేదూ?... అన్ని పశువులు... ఆ మైదానంలో... వాటి, హాహాకారాలు... ఆర్తనాదాలు... కానీ ఆ గోవులు...

కథలో లాగా, తిరగబడటానికి పూర్వరంగంలో లాగా వున్నాయా?... డొక్కలు పీక్కుపోయి... తోలు జారిపోయి... కండ అనేది లేని అస్తిపంజరాలు... అన్ని వేల అస్తిపంజరాలు ఒక్కచోట... ఒకే ఒక్కచోట... స్కానింగ్‌లో చూపించే 'స్కెలిటిన్' బొమ్మల్లాగా... నెగెటివ్ ఫిల్మ్‌లో కనబడే... అసహజపు వస్తువులు తిరుగాడుతున్నట్లు... చావుకు రేపో, మాపో సిద్ధమయినట్లు... ఎవరిని కదిలించినా, తీర్చలేని దుఃఖాలు... అలివికాని ఆవేశాలు.

"ఎందుకమ్మా ఈ గడ్డి కేంద్రాలూ? ఏం చెయ్యనూ? మా చావేందో మేం చచ్చేవాళ్లం గదా?... ఇక్కడేదో... నాలుగురోజులు... ఎట్లానన్నా బతికించుకుందామని వస్తే... మా చావులు ఇక్కడే... తెల్లారిపోయేట్లు వున్నాయి.

గోనె సంచుల్లో కుండలూ... తపాళాలూ... చివికిపోయిన గుడ్డలూ... నెత్తులు మాసి... వొళ్లంతా దుమ్ముకొట్టుకుని... వాసనగొట్టుకుంటూ... పశువులకూ, మనుషులకూ తేడా తెలియనట్టుగా... గుంజలకు కట్టేసి వున్న పశువుల ఆక్రందనలు.. మంటలు ఎత్తే ఎండ... చుక్క నీళ్లు... పిడికెడు గడ్డీలేక... తాళ్లు గుంజుకునే ఓపిక కూడా లేని గొడ్డూగోదా... పశువులే ఏడుస్తున్నాయో? జనమే ఏడుస్తున్నారా?... అర్థమే కాని స్థితి.

"ఏం చూడగలిగామక్కడ?... వినలేకా... చూడలేకా... దుఃఖాన్ని దిగమింగే శక్తి లేకా... పోదాం... పదండి, అంటూ పారిపోయి, రావాలనిపించలేదూ?... ఎలా రాయాలి... ఏమని రాయాలి... అక్కడ కారే కన్నీళ్లు ఎత్తిపట్టి... పెన్నులో నింపగలనా? సూరీ... బాధను, ఒక స్థాయిదాకే భరించగలం... అది దాటితే... అంతా! మామూలు కావచ్చు... బహుశా 'సర్వం మిధ్యంటే' ఇదేనేమో?

"మేమిక్కడ స్థానికులమయ్యా!... ఇక్కడి వాళ్లకిచ్చినట్లు... మాకూ తలో ఐదు కిలోలు గడ్డి ఇస్తే... తీసికెళ్లిపోతాం గదా?... వీళ్లందరూ, ఎక్కడి నుండో వచ్చారు... చెంబూ, తపాళాలతో సహా సంసారాలు సంసారాలే వచ్చారు... మేమెట్లా రాగలం... ఇంట్లో ఇద్దరమే వున్నాం సారూ... గొడ్లను తోలుకోనే రావాలా? ఆమడ దూరం పోయి మంచినీళ్లే తెచ్చుకోవాలా? పిల్లల్నే సంజాయించుకోవాలా?"

"మేము తల్చుకుంటే వీళ్లంతా ఇక్కడుండగలరా?" ఆవేశం తట్టుకోలేని ప్రశ్నలు

నిజమే. గడ్డి కోసం ఎంతెంత క్యూలూ?... గొడ్లను కట్టేసిన కాడ కాపలా ఒకరు... గడ్డి కోసం క్యూలో ఒకరు... గొడ్లకు నీళ్ల కోసం ఒకరు... వీళ్లందరికీ

# అనగనగా ఒక అమ్మ

జమీన్

"అయ్యో నీకప్పుడే నూరేండ్లూ నిండిపోయినాయానె తల్లీ! నీకా కాపురం వద్దే అంటే ఇన్పించుకోకపోతివి. ఆకరికా కాపురమే నిన్ను కాటికి పంపిందానే తల్లీ? పాపిష్టోడు ఎంత పనిజేసిండే..." కూతురుశవంమీద పడి గుండెలవిసేలా రోదిస్తోంది శారద.

ఇంతలో చావు డప్పులు దడదడా మోగినాయి. శవాన్ని తీసికెళ్లడానికి మనుషులొచ్చారు.

"ఒద్దు నా కూతుర్ని తీస్కపోవద్దు. నానుంచి నా కూతుర్ని తీస్కపోవద్దు" గుండెలు బాదుకుంటోందామె.

ఆమె చేతుల్ని పట్టుకొని శాంతింప జేయడానికి ఎవరెవరో విఫల ప్రయత్నం చేస్తున్నారు. విపరీతంగా పెనుగులాడుతోందామె.

దిగ్గున లేచి కూర్చుంది శారద. గుండె దడ దడలాడుతోందామెకు. పీడ కల కన్నానని అర్థం కావడానికి కొన్ని క్షణాలు పట్టింది. కన్నది కలే అయినా నిజమేనన్నంతగా భయం వేస్తోందామెకు. బిగ్గరగా ఏడ్చింది.

ఆమె ఏడుపుకు ఉలిక్కిపడి నిద్ర లేచాడు రామచంద్రం. కొంచెంసేపు అయోమయంగా అన్పించిందతనికి. లేచి పక్కన కూర్చొని ఆమె భుజాన్ని తడుతూ "ఏమయింది శారదా?" అన్నాడు. బెడ్‌లైట్ వెలుతురులోనూ ఆమె చెంపల మీద కన్నీటి ధారల్ని చూసాడతను.

శారద వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉంది.

"ఏమన్నా పీడకలబడ్డదా?" అనునయంగా ఉందతని గొంతు.

"ఊ" అన్నట్టు తలూపింది.

"మళ్లా అటువంటి కలేనా?" అనడగకుండా "ఏం కలబడ్డది?" అనడిగాడు.

కొద్దిక్షణాలు చెప్పడానికి మనసురాక ఆగింది. మళ్లీ భారాన్ని పంచుకోవడానికన్నట్లు "మళ్లా అమ్మడు సచ్చిపోయినట్టు కలొచ్చింది. ఎంట్లుందో అది" అంటూ మళ్లీ ఏడ్చింది.

ఇటీవల కాలంలో ఆమె నాలుగైదుసార్లు కూతురు చనిపోయినట్టు కల కన్నది. "ఊకో కలే గద. కలకే ఇట్లేడుస్తె ఎట్ల?"

"కలే గద' అని మనమిక్కడ చేతులు ముడుచుకుని కూసుంటే, కల నిజమే అయితది" ఆమె గొంతులో భర్త మీద నిరసనా, కోపమూ రెండూ ధ్వనించాయి.

"అరె మనమేం జేస్తం?"

"ఏం జేస్తమా? పోయి దాన్ని తీసుకురా. దానికా సంసారమూ వద్దు. సట్టుబండలూ వద్దు. మన కండ్లముంగట ప్రాణాల్తోనన్నుంటది."

"నేను తీస్కరావద్దు అంటున్ననా? ఎన్నిసార్లు జెప్పినం దానికి వచ్చెయ్యమని. అదింటుందా?"

"ఇనకపోతే కాళ్లూ జేతులు కట్టేసి తీస్కరా? నీ వల్ల కాకుంటే చెప్పు నేను గూడ వస్త"

"తీస్కొచ్చుడు సమస్య కాదుగనీ రేపది 'నా సంసారాన్ని మీరే నాశనం జేసింద్రు' అంటే ఏం జవాబు చెప్తం? దానంతట దానికి తెల్సిరావాలె గని"

"దానికి తెల్సిరాదు. దానికి తెల్సొచ్చేటప్పటికి అదుండదు భూమ్మీద. మంచీ చెడూ ఆలోచించుకునే వయసు కాదు దానిది. పోనీ అననీ మనమే నాశనం జేశామని, పద్దం, అదేమన్నా అననీ మనకండ్ల ముంగటుంటే సాలు"

"అరె కొంచెం ఆలోచించు శారదా. ముందు ముందు.." అతని మాటల్ని పూర్తి చేయనీయకుండానే విరుచుకుపడిందామె.

"నేనింకేం ఆలోసించను. నీకేం ఎన్నయిన ఆలోసనలు జేస్తవ్. దాని ప్రాణాలు పోయేదాక ఆలోసనలు జేస్తవ్. నీకేంది? దాన్ని కన్నవా? కడుపుల మోసి, రక్తమాంసాలు పోసి కన్న నేను. కాబట్టి బాధ నాకు తెలుస్తుంది. దానికేమన్నయితే నేను బత్క."

# పీర్ల పండగ

చిన్న

పొద్దున వచ్చి కంపెనీపని పూర్తి చేసుకునేసరికి మధ్యాహ్నం దాటిపోయింది. కడుపుల లుకలుకమంటుంటే, అన్నం తిని తీరిగ్గా బస్టాండ్‌లో కూర్చున్న.

హైద్రాబాద్, సికింద్రాబాద్‌కు పోయే బస్సులు రడీగా ఉన్నాయి. బస్సు ఎక్కాల్నా వద్దా? ఈడికి పనిమీద వచ్చిన ప్రతిసారి ఏదో వెతుకులాట, దేని గురించో పిసుకులాట.

ఒకసారి వూరికి పోయెస్తె? ఎటు తేల్చుకోలేక బస్టాండ్‌లోని బెంచిమీద ఓ మూలకు కూర్చున్నాను. ఎదురుగా భువనగిరిగుట్ట. దానిమీద రాజుల కాలం నాటి పతనమవుతున్న కోట. దానిచుట్టూ ఉన్న ప్రహరిగోడ ఎన్ని దౌర్జన్యాలను, దోపిడీలను, హత్యలను చూడలేదు! ప్రహరిగోడకు అమర్చిన రాళ్లను చూస్తుంటే ముక్కలు ముక్కలు నరికిన శరీర భాగాలు గుర్తుకొస్తాయి.

ఇప్పుడేగాదు, చిన్నప్పటి నుండి ఈడికి వస్తే ఈ గుట్టను, దాని మీది కట్టడాల్ని ఒకసారి చూడంది పోబుద్ధి కాదు. చూసినపుడల్లా ఏవో జ్ఞాపకాలు ముసురుకుంటయి.

ఎటూ తేల్చుకోలేని గందరగోళం. సన్నటి తలనొప్పి మొదలయింది. నెమ్మదిగా లేచి బస్టాండ్‌లోని క్యాంటిన్‌లోకి చేరాను. చాయ్ తీసుకొని ఓ కిటికి పక్కన కూర్చున్న.

ఆశ్చర్యం! గుట్టమీద కోటను మైమరిపించే కోటలాంటి కోట. అది కోటగాని కోట. పోలీస్ ఠాణా. కిటికి గుండ స్పష్టంగా కన్పిస్తుంది.

రాజులు శత్రువుల భయానికి పద్మవ్యూహంలో కోటల్ని నిర్మించుకుండిరి. ఈ పోలీసులకెందుకు పద్మవ్యూహాన్ని మించిన పోలీస్ స్టేషన్‌లు? లోపలికి పోవుడు కష్టమె. పోయిన, బయటికి వచ్చుడు కష్టమె.

చాయ్ తాగుతుండగానే, బస్టాండ్‌ముందు రోడ్డుమీద ఏదో డప్పుల చప్పుడు, హడావుడి వినిపించసాగింది. ఆ చప్పుడుకు క్యాంటిన్ నుండి బయటకు వచ్చాను.

రోడ్డు పక్కనున్న దుకాణాల ముందు రెండు మూడు పీర్లు ఎగురుతున్నాయి. వాటి వెనుక కొద్దిమంది జనం. వాళ్లెనుక మరికొంతమంది పోలీసులు నడుస్తున్నారు. పోలీసు జీబులు హడావుడిగా అటిటు పరిగెత్తుతున్నాయి.

టౌన్‌ల పరిస్థితి కొంత ఆందోళనకరంగానే కన్పిస్తుంది. బస్టాండ్‌లో ఎవరో ఒకతను చెపుతుంటే మిగిలిన ప్రయాణికులు గుంపులుగా చేరి అతను చెపుతున్న మాటలు వింటూ, రోడ్డు మీద ఎగురుతున్న పీర్లవైపు చూస్తున్నారు.

"నిన్న టౌన్‌లో చిన్న గొడవయిందిలె. పీర్లు ఎగురుకుంటు శివాజినగర్‌లో ఏదో గుడిముందు నుండి పోతున్నారట – ఈడ్నుండి పోవద్దని ఆ కాలనీ వాళ్లు అడ్డం తిరిగారు. మేం ప్రతిసారి ఈడ్నుంచే పోతాం, ఈడ్నె ఎగురుతాం, ఎప్పుడు లేంది ఇప్పుడేందని సవార్లు ఎగిరేటోళ్లు అన్నారంట. దాంతో గొడవ మొదలయి, కొట్లాటలకు దిగినరు. అందుకే ఈ పోలీసులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు...", తెలిసినతను తనకు తెలిసింది చెప్పుకుపోతుండు.

"ఎగిరేటోళ్లను ఎగురనీయకుండా వీళ్లకెందుకు మధ్యన?" ఎవరో గుంపుల నుండి అండు.

"పోయెకాలం వస్తే గిట్లనె ఉంటది" ఇంకో అతను అండు.

వాళ్లు చెప్పుకుంటున్న మాటలు వింటుంటే సన్నటి ఒణుకు మొదలయింది.

ఎక్కడో గుజరాతో, అహ్మదాబాదో, హైద్రాబాద్ పాతబస్తినో అనుకుంటుంటే ఈరోజు టౌన్‌లకు పాకబట్టె. రేపు రేపు ఊర్లకు పారుతదా ఏమీ? ఒళ్లు జలదరించినట్లయింది. దీన్ని కొద్దిగైన ఆపలేమా? ఎందుకోగాని ఒక్కసారిగా ఊరిలోని ఇక్బాల్, బాస్కర్, కిష్టయ్య, యాదయ్య గుర్తొచ్చారు. ఒక్కసారి వాళ్లను కలిసొస్తే బాగుండు. టైం చూసుకున్నాను. నాలుగు కావస్తుంది. రేపు ఎట్లాగు పీర్ల పండుగకు కంపెనీ సెలవె. రేపు సాయంత్రం వరకైన పట్నం చేరుకోవచ్చు.

అనుకున్నంతలో బస్టాండ్‌లో ఉన్న టెలిఫోన్ బూత్‌లోకి చేరాను. తన కోసం పిల్లలు, కరుణ ఎదురు చూస్తుండవచ్చు. తన పక్క పోర్షన్ వాళ్లకు ఫోన్ వుంది. రింగ్ చేశాను.

# బేతాలుడి బంగారు రాజ్యం

భావన

అనగనగా... కాకులు దూరని కారడవి. చీమలు దూరని చిట్టడివి. అయినా మనుషులుంటారు. మనుషుల కోసం మానవ మృగాలు వేటాడుతుంటాయి. హైటెక్ ఖడ్గాన్ని పట్టుకొని కాసేపు బెదురు చూపులు, మరి కాసేపు భయంకరమైన చూపులు, ఎందుకోసమో అన్వేషిస్తూ... శవాల్ని భుజంమీద మోస్తూ.... బేతాలుడి ఏడేళ్ల నడక. జీవంలేని, జీవితంలేని బంగారు రాజ్యం... ఎడతెరిపిలేని కల... ఈ సుదీర్ఘ ప్రయాణంలో 'ముఖాముఖి'లు లెక్కలేనన్ని. శవాల వాసనల్ని పసిగట్టినట్టుగా మనుషుల రూపాల్ని చూడలేదు. మనుషుల మాటల్ని వినలేదు.

రోజుకు పద్దెనిమిది గంటలు... ఒకటి కాదు, రెండు కాదు... ఏడేళ్ల సుదీర్ఘ నడక... శవాల్ని మోస్తూ... నిర్విరామ బేతాలుడి ఎడతెరిపిలేని కల... "అంతా బంగారుమయం కావాలి, అందుకోసరం ఎంత త్యాగానికయినా సిద్ధం" శవాల మీద పేలాల్ని చల్లి దెయ్యాల్ని లేపాలి. మనుషులు లేవకూడదు. భుజం మీదే శవాలై తూగుతుండాలి.

బేతాలుడు సముద్రంకన్నా సహనశీలి. నేర్పు, ఓర్పు వాడి సొంతం. స్మశానంలో కూడా ప్రశాంతంగా వుండాలనుకునే శాంతికాముకుడు. మనుషుల శవాలను భుజాలమీద మోస్తూ మోస్తూ కాసింత నెత్తురు జుర్రుకుని మిగతా మాంసం ముద్దల్ని మృగాలకే దానం చేస్తానని వాగ్దానం చేసిన హైటెక్ బేతాలుడు. మాట తప్పడు..

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+3
3**

* * *